12.09.2022*
*అమరావతి*

*సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన కాపు కార్పొరేషన్ చైర్మన్, పోలవరం విలీన మండలాల మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు*

*పోలవరం విలీన మండలాల్లోని మున్నూరు కాపు కులస్తులకు బీసీ–డీ కింద గుర్తింపు ఇచ్చిన ఏపీ ప్రభుత్వం, ఈ మేరకు ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం*.

*ఇటీవల సీఎంని కలిసి తమను బీసీలుగా గుర్తించాలని విజ్ఞప్తి చేసిన విలీన మండలాల్లోని మున్నూరు కాపులు*

*సీఎం శ్రీ వైఎస్ జగన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపిన మున్నూరు కాపు సంఘం నాయకులు*

*ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరి, మున్నూరు కాపు సంఘం ఎటపాక డివిజన్ ప్రెసిడెంట్ ఉమాశంకర్, నాయకులు వెంకటేశ్వర రావు, నాగేంద్ర, శివాజీ, నాగేశ్వరరావు, నాగ సూర్యనారాయణ, రాహుల్ నాయుడు*.